# HFC Launching Press Coverage

## ప్రభువును బట్టే ప్రభుత్వం నడుస్తుంది: రమణాచారి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కె.వి.రమణాచారి

**అమీర్‌పేట:** ఎక్కడైనా ప్రభువు ఆలోచనలకు అనుగుణంగానే ప్రభుత్వం నడుస్తుందని, పాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు డా॥ కె.వి.రమణాచారి అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 42వ వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ వెబ్‌సైట్‌ను ఆదివారం అమీర్‌పేటలోని సారథీ స్టూడియో ప్రివ్యూ థియేటర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమణాచారి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సినిమా పరిశ్రమకు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందేలా కృషి చేస్తానన్నారు. ఈ క్లబ్‌ను సినిమా రంగం ఆదరించాలని కోరారు. సినీ రచయిత వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ రూపొందించిన వెబ్‌సైట్ సినీ ప్రియులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఫాదర్ చిత్రాన్ని ప్రివ్యూ థియేటర్‌లో ప్రదర్శించారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు Hyderabad (25-04-2016)

# హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్‌ను చిత్రపరిశ్రమే ఆదరించాలి

**హెచ్ఎఫ్‌సీ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు కేవీ.రమణాచారి**



సంస్థ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ కేవీ.రమణాచారి తదితరులు

**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :** హైదారాబాద్ ఫిల్మ్ క్లబ్ లాంటి సంస్థలను సినిమా రంగమే ఆదరించాలని ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌క్లబ్ 42వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సారథి స్టూడియోలో సంస్థ వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 42 ఏళ్లపాటు ఫిల్మ్‌క్లబ్‌ను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మరో నాలుగు దశాబ్దాలకుపైగా సంస్థ చరిత్ర శోభయమానంగా వెలుగొందాలని ఆశించారు. అందుకు చిత్ర పరిశ్రమ పూర్తిగా సహకరించాలన్నారు. ప్రభుత్వం నుంచి ఫిల్మ్‌క్లబ్‌కు ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందించేందుకు యత్నిస్తానని హామీ ఇచ్చారు.

**ఫిల్మ్‌క్లబ్ కృషి చరిత్రలో నిలిచిపోతుంది**

ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ హెచ్ఎఫ్‌సీ ఎన్నో చిత్రోత్సవాలను నిర్వహించిందని గుర్తుచేశారు. ప్రపంచ సినిమాను అధ్యయనం చేసేందుకు ఫిల్మ్ ఫెస్టివల్స్ దోహదపడతాయన్నారు. ఫిల్మ్‌క్లబ్ కృషి చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. ప్రముఖ చిత్ర దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ హైదరాబాద్ ఫిల్మ్‌క్లబ్ ఎన్నో అంతర్జాతీయ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిందన్నారు. సారథి స్టూడియో సహకారం మరవలేనిదన్నారు. దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ఫిల్మ్‌క్లబ్ మంచి చిత్రాలను ప్రోత్సహిస్తోంది. దూరదర్శన్ వద్ద ఉన్న ఉత్తమ చిత్రాలను ఫిల్మ్‌క్లబ్ తరపున ప్రదర్శన కోసం ఇవ్వడానికి సిద్ధమన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఫిల్మ్‌క్లబ్ అధ్యక్షుడు అల్లాణి శ్రీధర్, కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, సారథి స్టూడియోస్ డైరెక్టర్ కేవీ.రావు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ
మన పత్రిక మన ఆత్మగౌరవం

**Hyderabad (25-04-2016)**

# హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ వెబ్‌సైట్ ప్రారంభం

**సనత్‌నగర్:** మంచి సినిమాల ప్రదర్శనతో హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ (హెచ్‌ఎఫ్‌సి) ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ఆకాంక్షించారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ వెబ్‌సైట్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం అమీర్‌పేట్ సారథి స్టూడియోలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమణాచారి మాట్లాడుతూ హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ చేసే కార్యకలాపాలకు స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం తరుపున కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం సారథి స్టూడియో నిర్వాహకులతో కలిసి చేపడుతున్న కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. 42 ఏళ్లుగా హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలకు సినిమా రంగమే హెచ్‌ఎఫ్‌సిని ఆదరించాల్సిన బాధ్యత ఉందన్నారు. సినీ కళాకారులను గౌరవించి సినిమాలను ప్రదర్శించడం వంటి గురుతర బాధ్యతను హెచ్‌ఎఫ్‌సీ నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన వెబ్‌సైట్ (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.హైదరాబాద్‌ఫిల్మ్‌క్లబ్.ఓఆర్‌జీ)ద్వారా సేవ కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. అంతర్జాతీయ సినిమాల ప్రదర్శనకు హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ చేస్తున్న కృషికి ప్రభుత్వం తమ సహకారం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో దూరదర్శన్ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బొగ్గవరపు వెంకటరావు, సినీ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, సినీ దర్శకుడు రేలంగి నర్సింహ్మారావు, సారథి స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కేవీ రావు, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు అల్లాని శ్రీధర్, కార్యదర్శి ఎస్‌ఎస్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 'ఫాదర్' సినిమాను ప్రదర్శించారు.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM

**Hyderabad (25-04-2016)**